


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 279 శుక్రవారం 04-10-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు జీలు : 4 వెల : 5 రూ/..

## మూసీ బాధితుల కోసం
# ఓ 500 కోట్లు ఇవ్వండి

### - 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా

- మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే
- పదేళ్ల పాటు అప్పులు ..తిప్పలు తప్ప మరొటి లేదు
- తప్పులు...అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
- బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్ 3:** హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల




పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## పిచ్చోడి చేతిలో రాయిలా
# రేవంత్ రెడ్డి పాలన

**ఫార్మాసిటీ భూముల్లో రియల్ దందా**

**మాజీమంత్రి హరీష్ రావు ఆరోపణ**





**హైదరాబాద్,అక్టోబర్3:** రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ' గరీబీ హఠావో అంటే రేవంత్ కిసాన్ హఠావో' అంటున్నారని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని ్గ÷ర్ అయ్యారు. న్యాల్‌కల్ మండలంలో తలపెట్టిన ఫార్మాసిటీ భూ సేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. అవసరమైతే గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్తామని హెచ్చరించారు. రైతుల పోరాటానికి అండగా ఉంటామని హామీఇచ్చారు. రైతుల జోలికి వస్తే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ శివారులో ఫార్మాసిటీ ఏర్పాటు చేయకుంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని కోరారు. మూసీని మంచిగా చేస్తానని ఫార్మాసిటీ పేరుతో మంజీరా నదిని కలుషితం చేస్తావా అని ప్రశ్నించారు. భూసేకరణను అడ్డుకుంటామని.... తానే వచ్చి బుల్డోజర?లకు ఎదురు నిలబడతానని అన్నారు. రేవంత్‌ది నకిలీ ఇందిరమ్మ పాలన అని విమర్శించారు. సీఎం కుర్చీ కోసం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు మారారని విమర్శించారు. పోరంబోకు, రాళ్లురప్పల భూముల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని.. వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డిని హరీష్‌రావు కోరారు.

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు
# భూమి ఇవ్వాలి

**తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు**

**ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపి ఈటెల రాజేందర్**



**తొలి సమయంహైదరాబాద్,అక్టోబర్3:** ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులం తా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కెటిఆర్‌ను వదలని కొండా సురేఖ

**కెసిఆర్ కనిపించకపోవడంలో కెటిఆర్ పాత్ర**

**ఫామ్‌హౌజ్‌లో ఏమైనా చేశాడేమోనని అనుమానం**

**ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పెట్టాలని సూచన**

**మరోమారు ఘాటు విమర్శలు చేసిన మంత్రి**

**తొలి సమయం సిద్దిపేట,అక్టోబర్3:** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై పిచ్చి రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆరే ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కేటీఆర్ సీఎం అనుకుని పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. భారాస ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయనే. బడ్జెట్ రోజు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. భారాస నుంచి భాజపాకు క్రాస్ ఓటింగ్ జరిగిందని కొండా సురేఖ ఆరోపించారు. కేటీఆర్‌కి పదవి కాంక్ష ఎక్కువ.. కేసీఆర్‌న్ని ఫామ్ హౌజ్ లోపల కేటీఆర్ గొంతు పిసికిండో ఎమోనన్న అనుమానం వస్తుందని తీన్మార్ మల్లన్న అంటున్నారు. మరీ తీన్మార్ మల్లన్న అనుమానం వ్యక్తం చేసినట్లు ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ఏమో కానీ.. గత కొన్ని రోజులుగా కేసీఆర్ మాత్రం కనిపించడం లేదని మంత్రి సురేఖ



హాట్ కామెంట్స్ చేశారు. గజ్వేల్ నియోజవర్గం నుండి గెలిచిన వ్యక్తి సలహాలు ఇవ్వమంటే ఎక్కడున్నాడో తెలియదని.. మిమ్మల్ని గెలిపించిన గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలని కేసీఆర్‌ని నిలదీశారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టమని కోరుతున్నానని గజ్వేల్ ప్రజలకు సూచించారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలువలేకపోయిందనే భావన నాలో ఉందన్నారు. బీజేపీకి బీఆరెస్ అమ్ముడు పోవడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మెదక్‌లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు.

## బిఆర్ఎస్ నేతల
## ఇష్టారాజ్యంగా ఆరోపణలు

**మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,అక్టోబర్3:** తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. రాహుల్‌పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను కావాలనే ప్రభుత్వం బద్నాం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కొండా సురేఖ వ్యాఖ్యలపై పీసీసీ స్పందనే తన స్పందన అని చెప్పుకొచ్చారు. అలాగే, హైడ్రాకు ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీ అభివృద్ధి, సంక్షేమంపై చాలెంజ్ చేస్తాం. కత్తుల యుద్ధం చేస్తా అంటే నాలుగేళ్ల తర్వాత చేద్దాం. సంచులు మోసింది వాళ్లే అందుకే అదే గుర్తుకు వస్తుంది. ఇష్టారాజ్యం, అడ్డగోలుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే సహించేది లేదు. పార్టీ పరంగా ఏమైనా తప్పులు జరిగితే రాహుల్ గాంధీ సరిచేస్తారు. అంతేగానీ మూసీ ప్రాజెక్ట్‌కు రాహుల్ గాంధీకి ఏం సంబంధం లేదు. రాహుల్ గాంధీపై విమర్శలు చేసి రెండు రోజులు వార్తల్లో ఉండాలి అనుకుంటున్నారు.డిజిటల్ కార్డుల కార్యక్రమంలో ఈటల రాజేందర్‌కు ఆహ్వానం అందలేదు అంటే సమీక్ష చేస్తాం. ప్రోటోకాల్ అంశంలో ఎక్కడ తప్పు జరిగిందో రివ్యూ చేస్తాం. ప్రభుత్వ కార్యక్రమాలను కావాలనే బీఆర్ఎస్ నేతలు బద్నాం చేస్తున్నారు. జహీరాబాద్‌కు పొల్యూషన్ కంపెనీలు అని హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. జహీరాబాద్‌కు త్వరలో హ్యుందాయ్ సంస్థ వస్తుంది.. అది పొల్యూషన్ సంస్థనా?. తెలంగాణ నుంచి కంపెనీలు తరలి వెళ్తున్నాయి అనేది అవాస్తవం.

## చెంచులు, గిరిజనులకు
# మెరుగైన వైద్య సేవలు

**రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలబలోపేతం**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్3:**రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచులు, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచులకు, గిరిజనులకు అందుతున్న వైద్య సేవలపై హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య భవన్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఐటీడీఏ పరిధిలోని ఉట్నూరు, భద్రాచలం, ఏటూరు నాగారం, మున్ననూరు లతో పాటు ఇతర జిల్లాలలో ఉన్న గిరిజనులకు, చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన విషయమై మంత్రి దామోదర్ రాజ నర్సింహా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో చెంచులు, గిరిజనులకు వైద్య వసతుల కల్పనపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖల అధికారులకు మంత్రి రాజనర్సింహా దిశానిర్దేశం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి చెంచు పెంట, గిరిజన గూడెంలో నివసించే ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. భౌగోళికంగా ఐటీడీఏ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో అరగంట లోపే వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులకు చేరుకునేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశర చేశారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు భౌగోళికంగా నెట్వర్క్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని దామోదర్ రాజ నర్సింహా చెప్పారు. అవసరమైన చోటా కొత్తగా ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలోని ఆసుపత్రులలో సిబ్బంది, డాక్టర్లు మందులు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ (ఈడీడీ) కంటే వారం ముందు గర్భిణీలను ఆసుపత్రికి తరలించి వారిని బర్త్ వెయిటింగ్ రూమ్ లలో ఉంచేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజ నర్సింహా పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలలో స్థానిక గిరిజన భాష తెలిసిన సిబ్బందిని నియమించాలన్నారు. తద్వారా వారి సమస్యలను విని పరిష్కరించేందుకు దోహద పడుతుందన్నారు.

# కాళోజీ వాకర్స్ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

**ఎన్టీఆర్ స్టేడియం ట్రాక్ నిర్మాణానికి 9:30 లక్షలు మంజూరు**

**ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 3:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వరదలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు తోచిన సాయం చేయడం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం,ఇతర సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేయడం అంటే కొన్ని కుటుంబాలకు ప్రాణదానం చేసినట్టేనని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కాకముందు నేను డాక్టర్ గా పని చేశానని రక్తదానం పైన నాకు పూర్తి అవగాహన ఉన్నదని రక్తదానం చేసిన 48 గంటల్లో రక్తము పునరుత్పత్తి అవుతుందని అన్నారు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ స్టేడియంలో ట్రాక్ నిర్మాణానికి 9:30 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 63 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్ నితీష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాధవ పెద్ది వెంకటరెడ్డి చేతుల మీదుగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో అతిథులుగా మున్సిపల్



చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న గార్లు అసోసియేషన్ ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గూడూరు నాగేశ్వరరావు, పెద్ది వెంకన్న, మందాటి మధుసూదన్ రావు, పరమేశ్వర్, దేవుడి మధుసూదన్ రెడ్డి, రాచకొండ ఉపేందర్, కోడెం శ్రీనివాస్, వేముల రవీందర్, మోహన్, పగడయ్య, కాసిం, పూజారి వెంకటేశ్వర్లు, మేడ వెంకటేశ్వర్లు, రాచకట్ల రవి, ఆకుల వెంకటేశ్వర్లు, రాజన్న ఆవునూరి రవి,రంగినేని మధుకర్, ఓలం విద్యాసాగర్, మేకల కృష్ణయ్య, నరసింహారావు, పులి దామోదర్, గంధసిరి మురళి, సోమ రవి, బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# భరతమాత సేవలో నరేంద్రుడు

**నరేంద్రుడి ఆశయ సాధనకై కంకణ బద్దుడైన పెండ్లి మల్లారెడ్డి**

**భారతీయ జనతా పార్టీ ఎదుగుదలే లక్ష్యంగా ఆయన అడుగులు**

**యువతకు, విద్యార్థులకు ఆయనే ఒక ప్రేరణ**

**పార్టీలో కీలక బాధ్యతలు అప్పగిస్తే మండలంలో అధికార పార్టీకి చుక్కలే..!**

**తొలి సమయం భూపాలపల్లి అక్టోబర్ 3 :** భరతమాత సేవలో ప్రధాని నరేంద్రుడు పరితపిస్తుంటే..ఆయన ఆశయ సాధనకై కంకణ బద్ధుడైన పెండ్లి మల్లారెడ్డి అనే యువకుడు మండలంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలే లక్ష్యంగా..యువతకు, విద్యార్థులకు ఆయనే ఒక ప్రేరణగా నిలుస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పెండ్లి ప్రమీల-జనార్ధన్ దంపతులకు 6 ఆగస్టు 1989వ సంవత్సరంలో ఆయన రెండవ సంతానంగా జన్మించారు. ఆయనకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఆయన 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ ఇస్సిపేటలో, ఓపెన్ ఇంటర్ జడ్పీహెచ్ఎస్ మొగుళ్ళపల్లిలో, డిగ్రీ కాకతీయ యూనివర్సిటీ హన్మకొండలో, పీజీ శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ లో విద్యాభ్యాసం చేశారు. ఉన్నత చదువులు చదివిన మల్లారెడ్డి దేశ సేవ చేయాలనే సంకల్పంతో..దేశభక్తి భావాలు కలిగిన బిజెపి పట్ల ఆకర్షితుడైనాడు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ సేవలో అంకితమైన తీరును చూసి మల్లారెడ్డి నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన అనంతరం మల్లారెడ్డి చురుకుతనాన్ని చూసిన అధిష్టానం 2014 సంవత్సరంలోనే ఆయనను బిజెపి గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించింది. 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. అనంతరం ఆయన అంకితభావాన్ని, పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం 2021 సంవత్సరంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా, శక్తి కేంద్ర ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించింది. ఎంతో ఇష్టంతో ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తూ..పార్టీ పటిష్టతకు పాటుపడుతూ..భారతీయ జనతా పార్టీని మండలంలో విస్తరింప చేస్తున్నాడు. యువతకు, విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తూ..వారిలో జాతీయ భావాలను నింపుతున్నాడు. మండలంలో కలియ తిరుగుతూ..శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ..తన వంతుగా ఆర్థిక సహాయాలను అందిస్తూ..పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నారు. పార్టీ పటిష్టత కోసం ఇస్సిపేట గ్రామంలో సైతం భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి..కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నేతకు బిజెపిలో కీలక బాధ్యతలు



అప్పగిస్తే..రానున్న రోజుల్లో అధికార పార్టీకి చుక్కలు చూపడం ఖాయం అంటున్నారు ప్రముఖ విశ్లేషకులు.

# తగ్గేదే లేదు అంటున్న మాట్టి మాఫియా...

**బడి ఈడు పిల్లలతో మట్టి దందా**

**లావని భూములు, గుట్టలు, ఫారెస్ట్ భూములే టార్గెట్**


**రైతుల పేరుతో మట్టి కోసం అవసరం లేని బావులు**

**బడా బాబుల మామిడి తోటలు వెంచర్ లను మట్టితో అడ్డు అదుపులేకుండా నింపేస్తున్నారు**



**మానుకోటలో మట్టి మాఫియా వ్యవస్థీకృతమయ్యింది. గత పదేళ్లు నిరవధికంగా సాగిన మట్టి దందాతో పచ్చని చెట్లతో అలరించిన గుట్టలు మాయమై బోసిపోయాయి.. వందలాది గుట్టలు సర్వనాశనమై జీవవైవిద్యం అంచనా వేయలేని నష్టానికి గుర్తైంది.. సహజ సిద్ధమైన గుట్టలో నివసించే అనేకమైన పాములు పరిసరాల్లోని పల్లెల్లోని గ్రామాల్లోకి వచ్చాయి.. వాటిని వెంటాడి వెంటాడి గ్రామస్తులు చంపేస్తున్నారు.. ఉదాహరణకు బేతోలు గ్రామంలో జరిగిన ఓ అందమైన గుట్ట విధ్వంసం నిదర్శనమే సాక్ష్యంగా నిలుస్తుంది. బడి ఈడు పిల్లలతో దందా చేయడం గమనార్హం ప్రకృతి విధ్వంసానికి పాల్పడిన బడాబాబులు పిడికెడు మంది మాత్రం కోటేశ్వరుల కోసం అధికారులు చోద్యం చూడకుండా.. ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారువివరాల్లోకెళితే...**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 2 :** తాళ్లపూస పెల్లి రోడ్డులోని ఫారెస్ట్ భూములు. లావని పట్టాలు, ప్రభుత్వ భూములను మట్టి మాఫియా టార్గెట్ చేస్తోంది.. రైతుల కోసమే.. వాళ్ల అవసరార్థమే బావులు తీస్తున్నామంటూ.. అనేకమైన బావులాంటి గొయ్యిలు తీస్తున్నారు.. ఆ తరువాత పెద్ద పెద్ద బండరాళ్లతో నింపుతున్నారు.. ఇదంతా అధికారుల కన్నన్నల్లోనే మట్టి మాఫియా చెలరేగిపోతుందని అనుమానాలకు తావిస్తోంది.. ఒక్కోసారి ఈ మాఫియా అధికారుల పేర్లను ఉచ్చరిస్తూ.. వాళ్ల అవసరార్థమే మట్టిని తోలుతున్నామని బుకాయిస్తున్నారు. ఇప్పటివరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ వెంచర్లలో మట్టిని నింపేశారు.. ఇప్పుడు ఆ వెంచర్ల లో పచ్చటి చెట్లు కరువైపోయి.. కాసుల కక్కుర్తి తో నోళ్లు తెరుచుకొని కూర్చున్నాయి.. ఇదంతా గతం.. మళ్లీ అదే వేగంతో మట్టి మాఫియా చెలరేగిపోతుంది గుట్టలు లావని పట్టాలు ప్రభుత్వ భూములను తోడేస్తున్నారు. తాళ్ల పూస పెల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న లావని పట్టాలు గుట్టలు ఫారెస్ట్ భూముల నుంచి మట్టిని తోడేస్తూ గత 15 రోజుల నుండి నిరవధికంగా ఓ బడా బాబు ఓం నారాయణ మామిడి తోటలో వందలాది ట్రాక్టర్లతో ఎత్తు వంపులను చదును చేస్తున్నారు....దుంప రవి వెంకన్న, దంప లక్ష్మణ్ అను వారి నేతృత్వంలో.. ఈ మట్టి దందా కొనసాగుతోంది.. ఆర్డీవో, రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్, శాఖల అధికారులు అక్రమ మట్టి దందాకు పాల్పడుతున్న జెసిబి లు ట్రాక్టర్ల





యాజమాన్యాలను బాధ్యులుగా చేస్తూ చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు కొనసాగుతున్నాయి.. అధికారులు తూతో మంత్రంగాకాకుండా వారికి ఉండే మార్గదర్శకాలను ఆచరణలో పెట్టాలని కోరుకుంటున్నారు.. జెసిబి లు ట్రాక్టర్లను ఆర్టీవో ద్వారా సరియైన చర్యల తీసుకోవాలని కోరుకుంటున్నారు.. తూతూ మంత్రంగా ఫైన్స్ వేయడం ద్వారా మళ్లీ అదే జెసిబి లు అవే ట్రాక్టర్లు, నెంబర్ ప్లేట్లులేకుండా రోడ్లెక్కుతాయి విమర్శలు ఉన్నాయి. సంబంధిత శాఖల అధికారులు స్పందించి మట్టి మాఫియాను నిరోధించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు

## కురవి మండల కేంద్రంలో ఘనంగా గాంధీ జయంతి వేడుక

**అహింసే ఆయుధంగా స్వాతంత్రం సాధించిన గాంధీజీ నేటితరానికి అనుసణీయం**

**కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్**



**తొలి సమయం, కురవి అక్టోబర్ 4:**
అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర తెచ్చిన గాంధీ నేటి తరానికి ఆదర్శం అనుసరణీయం అని కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ అన్నారు కురవి మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి గాంధీ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా కొరవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మూలాలు మహాత్మా గాంధీ ఆలోచన విధానంలోనే ఉన్నాయని, అందుకోసం కాంగ్రెస్ను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉన్నదని, పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అవేరి మోహన్ రావు పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ డోర్నకల్ యువజన నాయకులు ఇస్లావత్ సుధాకర్ నాయక్, మాజీ గుడి చైర్మన్ రాము నాయక్ మాజీ సర్పంచ్ తుకారాం నాయక్ గాదె వీరభద్రం లక్ష్మయ్య, బెడద వీరభద్రం, ఆనందం, మోకాళ్ళ వీరన్న శ్రీధర్ సుమన్, చిన్న గణేష్ తదితర ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గాలి వాన వరదకు 7ఎకరాల పంట నష్టం

**తొలి సమయం,నెల్లికుదురు అక్టోబర్ 4:**
గాలి వాన బీభత్సానికి ఏడెకరాల వరి ఒరిగిపోయి, పంటకు పనికి రాకుండా రైతు నష్టపోయాడు, నెల్లికురుదురు మండలం మునిగలవేటి గ్రామానికి చెందిన పోకల సంపతయ్య పోగల రజిత కు ఉండవలసిన ఏడెకరాలు వరద బీభత్సానికి నీట మునిగి పూర్తిగా పనికి రాకుండా పోయింది. జరిగిన పంట నష్టాన్ని చూసి చలించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు రైతులకు దైర్యం చెప్పారు వెంటనే అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు



## ఎమ్మెల్సీ నిధులనుండి సన్ డ్రైన్ కోసం 5లక్షల కేటాయింపు



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 4**
మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డు శనిగాపురంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సన్ డ్రైన్, మరియు బతుకమ్మ మెట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, ఎడ్ల వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్, తల్లిదండ్రులపై చర్యలు

**128 కేసులు నమోదు**

**కారణం లేని మరణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమే..**



**మహబూబాబాద్ అక్టోబర్3:** మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడుతుందని.. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ హెచ్చరిక చేసారు, జిల్లా ఎస్పీ వివరాల ప్రకారం.. దసరా పండుగ సందర్భంగా బడి పిల్లలకు సెలవు దినాలు రావడం వలన తెలిసి తెలియని వయసులో మోజుతో మైనర్ డ్రైవింగ్ వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతోమంది చనిపోవడం, క్షతగాత్రులు కావడం జరుగుతుందని అన్నారు.. ఫలితంగా కుటుంబాలు. మానసికక్షోభకు గురపడమే కాకుండా చిన్న భిన్నం అవుతున్నాయని. అందుకే మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు.. ఆదేశాల అనుసారంగా 128 కేసులు నమోదు చేసారన్నారు.. స్కూలు మరియు కాలేజీ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు గురించి అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్లకు వారి కుటుంబ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరిక చేశారు.

## మోటారు సైకిళ్ల దొంగను పట్టుకున్న టౌన్ పోలీసులు : డి.ఎస్.పి తిరుమలరావు

**- అపరిచితుల నుండి అపరిచితుల నుండి తక్కువ ధరకు మోటార్ సైకిల్ కొనుగోలు చట్ట పరమైన చర్యలు**

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 03:**



మోటారు సైకిళ్ళ దొంగను అరెస్టు చేసినట్లు డిఎస్పి తిరుమలరావు తెలిపారు.. టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో మహబూబాబాద్ సలార్ తండా శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా. ఒక వ్యక్తి మోటార్ సైకిల్ ను పక్కకు పడేసి పారిపోతుండగా, పోలీసులు వెంటపడి పట్టుకున్నారు, అతని విచారించగా.. తన పేరు ధారావత్ బావ్ సింగ్27 తండ్రి భద్రు కులం లంబాడా వృత్తి వృత్తి కూలి.... గత కొద్ది కాలంగా మహబూబాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ నెహ్రూ సెంటర్ కురవి వీరభద్ర స్వామి గుడి చుట్టుపక్కల తాళం వేసిన 10 మోటార్ సైకిళ్లను దొంగిలించాడని అన్నారు వాటిలో ఆరు మోటారు సైకిళ్లను తక్కువ ధరకు అమ్మేశాడని అన్నారు ఇంకా తన దగ్గర నాలుగు మోటార్ సైకిల్ ఉన్నట్లుగా తెలియజేశారు ఇతని దగ్గర సైకిల్ మోటార్లు కొన్న వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది అన్నారు పనీ పాటు లేకుండా తిరుగుతూ జల్సాలకు మరిగి దొంగతనాలను అలవాటు చేసుకున్నాడని అన్నారు.. కనుక తక్కువ ధరకు వస్తున్నాయి అనే దురాశతో అపరిచితుల వద్ద మోటారు సైకిళ్లను కొనడం చట్టపరమైన నేరంగా పరిగణించబడుతుంది. అట్టి వారిపై కేసు నమోదు చేయడం అవుతుందని డిఎస్పి హెచ్చరిక చేశారు.. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టౌన్ సిఐ, ఎస్సై మరియు సిబ్బందిని అభినందించారు

# సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

**డిఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్**

**9న నిరసలనకు మందకృష్ణ పిలుపు**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్3:** సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిసున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని..అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని.. 9వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్, తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని.. ఇప్పటి వరకు ఈ విషయంపైఎందుకునిర్ణయంతీసుకోవడంలేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు, ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

# ఓటర్ల తుది జాబితా విడుదల

**స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్3:** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28, 573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతా ల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కి వస్తేనే ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది. కులగణన పూర్తి చేసిన తరువాతే రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో కులగణన పూర్తయి, రిజర్వేషన్లు ఖరారయ్యాకే ఎన్నికలు జరగనున్నాయి.

## చెంచులు, గిరిజనులకు

# మెరుగైన వైద్య సేవలు

**రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలబలోపేతం**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్3:** రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచులు, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలో నివసించే చెంచులకు, గిరిజనులకు అందుతున్న వైద్య సేవలపై హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య భవన్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఐటీడీఏ పరిధిలోని ఉట్నూరు, భద్రాచలం, ఏటూరు నాగారం, మున్ననూరు లతో పాటు ఇతర జిల్లాలలో ఉన్న గిరిజనులకు, చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన విషయమై మంత్రి దామోదర్ రాజ నర్సింహ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో చెంచులు, గిరిజనులకు వైద్య వసతుల కల్పనపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖల అధికారులకు మంత్రి రాజనర్సింహ్ దిశానిర్దేశం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి చెంచు పెంట, గిరిజన గూడెంలో నివసించే ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. భౌగోళికంగా ఐటీడీఏ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో అరగంట లోపే వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులకు చేరుకునేలా కార్యాచరణను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశర చేశారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు భౌగోళికంగా నెట్వర్క్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని దామోదర్ రాజ నర్సింహ్ చెప్పారు. అవసరమైన చోటా కొత్తగా ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలోని ఆసుపత్రులలో సిబ్బంది, డాక్టర్లు మందులు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ (ఈడీడీ) కంటే వారం ముందు గర్భిణీలను ఆసుపత్రికి తరలించి వారిని బర్త్ వెయిటింగ్ రూమ్ లలో ఉంచేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజ నర్సింహ్ పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలలో స్థానిక గిరిజన భాష తెలిసిన సిబ్బందిని నియమించాలన్నారు. తద్వారా వారి సమస్యలను విని పరిష్కరించేందుకు దోహద పడుతుందన్నారు. అటవీ ప్రాంతంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సేవలు అందించేందుకు బైక్ అంబులెన్స్ ను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐటీడీఏ ప్రాంతాలలో సీజనల్ వ్యాధుల నివారణ పై మంత్రి దామోదర్ రాజనర్సింహ చర్చించారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గిరిజన వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల వల్ల సీజన్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమీక్ష లో గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, హెల్త్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చోనీగ్తూ, ఫ్యామిలీ హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ వాసుదేవ్ రావు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా రేవంత్ ప్రభుత్వం

**రానివారికి 2లక్షల రుణమాఫీని పూర్తి చేస్తాం**

**గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణంలో మంత్రి తుమ్మల**

**తొలి సమయం సిద్దిపేట,అక్టోబర్3:** తల తాకట్టు పెట్టి అయినా రైతాంగానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీనీ పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గురువారం నాడు గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి తుమ్మల గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీపై మాట కూడా మాట్లాడలేదు. దేశంలో ఏ రైతు పండించని పంటలు మన రైతులు పండిస్తున్నారు. ప్రతి గింజను మార్కెట్ ధర కంటే ఎక్కువకు ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటాం. రైతును దగా చేసిన వాళ్ల మాటలు నమ్మవద్దు.

మేము ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేస్తాం. సంవత్సరం లోపు రూ. 300 కోట్లతో జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తాం అన్నారు. పామ్ ఆయిలో రాష్ట్రంలో, దేశంలోనే సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో ఉండాలి. ఇతర దేశాల నుండి లక్ష కోట్లు పెట్టు ఆయిల్ కొంటున్నాము. ఇప్పటికే 11 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇంకా 11 వేల ఎకరాలకు పెంచాలి. భారత దేశానికి కావలసిన ఆయిల్ మొత్తం తెలంగాణ ఇస్తుందని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి చెప్పారని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు 1వ తేది నుండి అందుబాటులోకి వస్తాయి. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనేక అబద్ధపు హామీలు ఇచ్చారు. నాటి ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా రాచరికపు నిర్ణయాలు తీసుకున్నారు. శాసన సభ్యునీ హోదాలో ఇంత వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రైతు వ్యతిరేఖ చట్టాలు తీసుకువచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగం అండగా ఉంది. గత ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన పనిముట్లను వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా చిన్న, సన్నకారు రైతులకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలపై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. కవిత కోసం బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయని.. అందుకే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. గజ్వేల్ ప్రజలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నమ్మకం ఉంది. మెదక్ ఎంపీ అభ్యర్థిగా బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్.. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకుంది. ఎంపీలుగా బీజేపీని గెలిపిస్తామని, కవితని వదిలిపెట్టాలని ముందే అమిత్ షాతో ఒప్పందం చేసుకున్నారు. ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలా అని మేము చూస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రాతలు రాపిస్తూ కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం ఇంతవరకు నియోజకవర్గంలో కానీ, అసెంబ్లీలో కానీ అడుగుపెట్టలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనేది ప్రశ్నగా ఉంది. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి కానీ అడ్డుపడితే ఊరుకునేది లేదని అంటూ విపక్షాలకు మంత్రి మాస్ వార్నింగ్ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి

- **సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్**
- **48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ**
- **రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు**
- **సన్నాల పేరిట జరిగే గోల్‌మాల్‌కు కట్టడి**
- **జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్**



**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి హైదరాబాద్**

వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత సీజన్ లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. ÷ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల నుంచి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లయిస్ ఎండీ డీఎస్ చౌహన్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పినట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా.. ఎక్కడైనా కొనుగోలు కేంద్రం అవసరమని కలెక్టర్లు భావిస్తే అక్కడ కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ÷ాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని సీఎం చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కావటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పుడు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని అన్నారు. సన్నవడ్ల సేకరణకు వీలుగా వేర్వేరు కొనుగోలు కేంద్రాలు, లేదా కొనుగోలు కేంద్రాల్లో వేర్వేరు కాంటాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. న్న వడ్లు కొనేటప్పుడు నిర్దేశిరచిన ప్రమాణాలు తప్పకుండా పాటించాలని అధికారులను అప్రమత్తం చేశారు. సన్న రకాలను ధ్రువీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. సన్న వడ్ల సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్మాల్ జరిగే ప్రమాదముందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అటువంటి తప్పులు, అవకతవకలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్ల సంచులపైన ఆ నెంబర్ తప్పకుండా వేయాలని సూచించారు. దీంతో ఏ తప్పు జరిగినా, ఏ దశలో గోల్ మాల్ జరిగినా ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందని చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని మార్గాల్లోనూ పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టుల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు÷ూలు ,తరుగు, తేమ పేరు తో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలని సీఎం చెప్పారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురి కాకూడదని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. న్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడే సంఖ్యలో గోనె సంచులు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ÷రినుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంటనే తరలించేందుకు తగిన రవాణా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి గంటకోసారి కొనుగోలు కేంద్రాలకు వాతావరణ శాఖ సూచనలను చేరవేయాలని, దానికి అనుగుణంగా కేంద్రాల్లో ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ÷-రతి రోజు కలెక్టర్లు తమ జిల్లాలో జరుగుతున్న కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షించాలని, ప్రతి రోజు ఉదయం నేరుగా క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. పాత పది జిల్లాలకు నియమించిన ప్రత్యేకాధికారులు ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ÷ాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలుంటే ఏ రోజుకారోజు పరిష్కరించాలని, సివిల్ సప్లయిస్ విభాగంలో 24చీ7 కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ ఏడాది రాష్ట్రంలో వరి సాగు చేసిన విస్తీర్ణంలో 58 శాతం సన్న రకాలు సాగయ్యాయి. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకంతో వచ్చే ఏడాది నుంచి సన్నాల దిగుబడి మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమంగా రాష్ట్రంలో వంద శాతం సన్న వడ్లు పండించే రోజులు వస్తాయన్నారు. దొడ్డు వడ్లకు మార్కెట్లో డిమాండ్ లేదని, ఎఫ్సీఐ వద్ద కూడా భారీగా నిల్వలున్నాయని, అందుకే సన్న రకపు వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. వచ్చే జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. సారి దిగుబడి అయ్యే 146 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో ట్రేడర్లు, మిల్లర్లు, కొనుగోలు చేసే ధాన్యం, రైతులు తమ అవసరాలకు ఉంచుకునే నిల్వలు పక్కనపెడితే.. 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశారు. అందులో 44 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉంటాయని చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చే విషయంలోనూ కలెక్టర్లు నిబంధనలను పాటించాలని చెప్పారు. గతంలో వరుసగా బకాయి పడ్డ డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇవ్వొద్దని చెప్పారు. మిగతా మిల్లర్లకు కూడా బ్యాంకు గ్యారంటీ తీసుకొని ధాన్యం ఇవ్వాలని సూచించారు. న్ని జిల్లాల్లో డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనను 5వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. మొత్తం 11062 మంది ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగలోపు నియామక పత్రాలను అందిస్తామని ప్రకటించారు. అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించేందుకు వీలుగా జిల్లాల్లో వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని విద్యాశాఖ అధికారులు సీఎంకు వివరించారు.

# బడుగుల పక్షపాతి చుక్కల ఉదయ్ చందర్ ఇకలేరు



**తొలి సమయం చీఫ్ బ్యూరో అక్టోబర్ 1:**
ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ,తొలితరం ఉన్నత విద్యావంతుడు, అదే తొవ్వలో తన స్ఫూర్తిని నడవడికలో అలవర్చుకుంటూ... మానుకోట బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా, నిరంతరం పేదోళ్లను ప్రేమించే చుక్కల ఉదయ్ చందర్ సోమవారం గుండె పోటుతో చికిత్స పొందుతూ.. హఠాన్మరణం చెందారు. ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిజం బీసీజె, ఎంసీజే పూర్తి చేశారు. వీటితోపాటు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు విద్యార్థి దశలో క్రియాశీల ఉద్యమ భావజాల ప్రేరణ కు ప్రభావితుడైన చుక్కల ఉదయ్ చందర్. ప్రారంభంలో జర్నలిస్టుగా ఇండియా టుడే జీవితాన్ని ప్రారంభించారు కొద్ది పీరియడ్ ఈనాడు దినపత్రిక లో కూడా పనిచేశారు ఆరోజుల్లో 1982 నాళ్ళలో మానుకోట రాజకీయాలు పెనుమార్పులకు కారణమైన తెలుగుదేశం పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ముందున్నారు.. చుక్కల ఉదయ్ చందర్, ఆలోచనావిధానం సహచరుడు అడ్వకేట్, వంగ నాగేశ్వరరావుకు ఆత్మీయ అనుచరులుగా ప్రాణ సమాన మిత్రులుగా క్లాస్మేట్స్ వీరిద్దరూ.. 1982 నాళ్ళలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీల అభ్యుదయ భావాలు కలిగిన అరుదైన వ్యక్తులుగా మానుకోట తెలుగుదేశం పార్టీలో వారిదైన ప్రత్యేకముద్ర వేసుకున్నారు.. ఆ తర్వాత చుక్కల రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ.. తెలుగుదేశం పార్టీ దిగ్గజాలు, రావూరి వీరయ్య, కడియం శ్రీహరి, భూపతి మల్లయ్య లాంటి లీడర్ల సరసన దీర్ఘకాలికంగా కొనసాగారు.తెలుగుదేశం పార్టీలో మండల వైస్ ప్రెసిడెంట్ గా,కొంత కాలం జిల్లా ప్రెసిడెంట్, కొనసాగారు. ఎంపీటీసీగా కొనసాగారు, నిరంతరం తన న్యాయవాద వృత్తిలో కొనసాగుతూనే రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.. తెలంగాణ ఉద్యమం తెచ్చిన పెనుమార్పుల్లో భాగంగా మారిన రాజకీయ సమీకరణాల కనుకూలంగా కాంగ్రెస్ లో చేరారు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు.. కాంగ్రెస్ పార్టీ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నితుడుగా,ఫాలోవర్ గా కొనసాగుతున్నారు.. పరిణతి చెందిన రాజకీయ నాయకుల్లో ఒకరైన చుక్కల ఉదయ్ చందర్ కు అవకాశాలు మెండుగా వచ్చినట్టే వచ్చిచేజారి పోతున్నాయి అనే చర్చలు కూడా ఉన్నాయి.. మానుకోట కాంగ్రెస్ పార్టీలో బీసీ నాయకుడుగా ఎదుగుతున్న క్రమంలో.. ఆయన స్థాయికి దగ్గ హెూదా లభిస్తుంది, అని ప్రజల్లో ఒక ఆశ ఉద్భవించిన ఈ సమయంలో చుక్కల ఉదయ్ చందర్ మరణం మానుకోట బడుగు బలహీన వర్గాలకు తీరని లోటుగా కాంగ్రెస్ లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ శ్రేణులు భావిస్తున్నాయి.

# నాగారం గ్రామంలో రెండో రోజు చేరుకున్న బతుకమ్మ సంబరాలు





**తొలి సమయం, వాజేడు అక్టోబర్ 03**
ములుగు జిల్లా వాజేడు మండలంలో రెండవ రోజు చేరుకున్న బతుకమ్మ సంబరాలు. బతుకమ్మ పాటలతో గౌరమ్మ పాటలతో మహిళలు, పిల్లలు, పెద్దలు, డిజె సాంగ్ లతో ఉర్రూతలూగి స్తున్నారు.
ఈ సంబరాల్లో ఎం.పి.టి.సి భార్య గొంది నర్సు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం గొంది, ఉమా, యలం, లక్ష్మి. బోధబోయిన, వాణి, సోమలక్ష్మి, దేవులపల్లి, సరస్వతి మల్లక్క పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా

# డిజిటల్ కార్డుల అందజేత

**పైలెట్ ప్రాజెక్ట్ సర్వే ను దేశాయిపేట లో ప్రారంభించిన మంత్రి.**

**కుటుంబాల సమగ్ర సమాచారం తో కార్డు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడి**

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**



**తొలి సమయం, వరంగల్, అక్టోబర్ 03**
ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యం గా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధి 12 వ డివిజన్ దేశాయి పేట లో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భం గా బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపద్యం లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందులో భాగంగా 200 వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తో పాటు 500 లకే గ్యాస్ సిలిండర్లను అందజేయడం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 నుండి 10 లక్షల పెంచడం రైతులకు రుణమాఫీ చేయడం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్ కార్డుల కోసం ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్ గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డు కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు.

ఇట్టి కార్డును ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా సర్వే ప్రారంభించడం జరుగుతున్నదని అందుకుగాను వరంగల్ లో రెండు డివిజన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని దేశాయిపేటలో ప్రారంభించుకోవడం జరిగిందని, మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం, ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుందని, ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కొనడం జరుగుతుందని, గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సూచించినట్లుగా మహిళలకు భరోసా అందించడానికి వారిని యజమానులుగా పేర్కొనడం జరుగుతుందని, అదే పంథా ను ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్ట్ లో భాగం గా సర్వే చేపట్టడానికి జిల్లా కలెక్టర్ ఉద్యోగులు సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి సర్వే నిర్వహింప చేస్తారని ఇందులో ఏమైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయడానికి పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకోవడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్ట్ సర్వే నిర్వహణకు డివిజన్ నుండి డేటా పంపించిన క్రమం లో 150 గృహాలను సర్వే చేయడానికి ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని పైలెట్ ప్రాజెక్ట్ అనంతరం అన్ని గృహాల్లో సర్వే నిర్వహించి డిజిటల్ ఫ్యామిలీ కార్డులు అందజేస్తామని డిజిటల్ కార్డులు ఇప్పిస్తామని, ప్రజల వద్దకు వచ్చే మధ్య దళారులను నమ్మవద్దని, సర్వే నిర్వహణ కార్డుల అందజేత నిష్పక్షపాతంగా పారదర్శకం గా జరుగుతుందని ఇట్టి అద్భుతమైన ప్రాజెక్టుకు రూపు కల్పన చేసిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని, వాటికి నిరుపేదలకు అందేలా చూస్తామని, డబుల్ బెడ్ రూమ్ లకు మరమత్తులు చేసి నిరుపేదలకు అందజేస్తామని, తప్పుడు హామీలు ఇచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్య వైద్యం అభివృద్ధి సంక్షేమమే ఎజెండా గా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందజేయడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం సంతోషదా యకమని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీల్లో భాగంగా రూ. 500 కే సిలిండర్ ను అందజేయడం జరుగుతుందని వ్యక్తిగత ఆధార్ కార్డు మాదిరిగా కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందజేయడం అందులో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడం తో పాటు అవసరార్డులు వ్యక్తిగత కార్డు లు కూడా పొందవచ్చని వరంగల్ (తూర్పు)నియోజక వర్గం లో 12, 38 డివిజన్ లను పైలెట్ గా ఎంపిక చేసి సర్వ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ దారిద్ర్య రేఖ కు దిగువ (బిపిఎల్) దారిద్ర్య రేఖ కు ఎగువ (ఏపిఎల్) తో సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి పైలట్ గా 12వ డివిజన్ ను ఎంచుకోవడం జరిగిందని ఈనెల 3 నుండి 7 వరకు సర్వే కొనసాగుతుందని, ఇక్కడ సుమారుగా 3 వేల కుటుంబాలు ఉన్నాయని అందులో నుండి 150 ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని , ఇందులో మరణించిన వారు ఉంటే వారి సమాచారాన్ని తొలగించడం కొత్తగా ఎవరైనా చేరితే సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఇంటింటి సర్వేలో పాల్గొని మంత్రి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ, డిజిటల్ కార్డు పై నగర ప్రజలకు అవగాహన కల్పించారు.



## పోలీస్ వాహనాలకు చెందిన పాత విడి భాగాల వేలం

**తొలి సమయం హన్మకొండ అక్టోబర్ 03**
వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ వాహనముల యొక్క రిపేర్ చేయబడిన పాత విడి భాగాలు, టైర్లు, బ్యాటరీలను తేదీ 05-10-24 (శనివారం) రోజున వేలం వేయడానికి కమీషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ నిర్ణయించినారు.కావున వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు తేదీ 05-10-2024 (శనివారం) రోజున ఉదయం 10:00 గంటలకు సిటీ మోటార్ ట్రన్స్ పోర్ట్ ఆఫీస్ హన్మకొండ, పోలీస్ హెడ్ క్వార్టర్స్ కి రాగలరు.

## బీజేపీ సభ్యత్వం తీసుకుందాం

## మోదీకి అండగా వుందాం

**సభ్యత్వ నమోదు పర్యవేక్షకులు బొమ్మగోని సతీష్,ఓబీసీ మోర్చ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు**



**తొలి సమయం, చిగురుమామిడి, అక్టోబర్ 03**
గురువారం నాడు చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు పర్యవేక్షకులు శ్రీ బొమ్మగొని సతీష్ మండలంలో కొండాపూర్, సుందరగిరి, బొమ్మనపల్లి రేకొండ గ్రామాల్లో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏవిధంగా జరుగుతూంది అని పర్యవేక్షణ చేయడం జరిగింది.అనంతరం మీడియతో మాట్లాడుతూ దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ,చిగురుమామిడి మండలం లో మేము తిరిగిన పై గ్రామాల్లో సభ్యత్వం నమోదు గణనీయంగా చేయడం జరిగింది.జాతీయ పార్టీ ఈనెల 15వ తేది వరకు సభ్యత్వ నమోదు కు అవకాశం ఇచ్చింది కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకొని సభ్యత్వం నమోదులో పాల్గొని ప్రతి బూత్ లో 200 సభ్యత్వం చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,బీజేపీ సభ్యత్వ నమోదు కన్వీనర్ అచ్చ రవీందర్,కో కన్వీనర్స్ కంది శంకర్,పడాల శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి, మడిశెట్టి కిరణ్,శ్రీమంతుల వెంకటస్వామి,తుల్లైల వెంకన్న, కాశవెని రమేష్, దాసరి సాగర్ రెడ్డి,పిరాల రవీందర్,గాంధ్రోత్ రామాన్న,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ కన్వీనర్ గా బోయిని ఆనంద్

**కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్న ఆనంద్..**

**ఆనంద్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు నాయకులు కార్యకర్తలు**

**తొలి సమయం చిగురుమామిడి, అక్టోబర్ 03**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ హ్యూమన్ రైట్స్,ఆర్టిఐ డిపార్ట్మెంట్ కన్వీనర్ గా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన యువ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని ఆనంద్ ను నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గురువారం ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా బోయిని ఆనంద్ మాట్లాడుతూ కన్వీనర్ గా నియమించిన పొన్నం అశోక్ గౌడ్ కు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆనంద్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి,ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడంలో తన వంతు కృషి చేస్తానని ఆనంద్ వివరించారు.ఆనంద్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,గ్రామస్తులు,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## జిల్లా కోర్టులో బతుకమ్మ వేడుకలు

**హాజరైన జిల్లా జడ్జి**



**తొలి సమయం,కరీంనగర్ /అక్టోబర్ 03**
బతుకమ్మ పండుగలో భాగంగా కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలోని బతుకమ్మ వేడుకలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ హాజరై బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. మహిళ న్యాయమూర్తులు, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అధిక సంఖ్య లో పాల్గోన్నారు.

## సహకార శిక్షణ కేంద్రము ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకన్నను సత్కరించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి



**తొలి సమయం, వరంగల్ అక్టోబర్ 03**
గురువారం నాడు హైదరాబాద్ లోని తెలంగాణ సహకార యూనియన్ కేంద్ర కార్యాలయములో సహకార శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకన్నను తెలంగాణ గంగపుత్ర సంఘము రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి శాలువాతో సత్కరించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101